




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 18 అక్టోబర్ 2025


# అసైన్మెంట్ భూముల్లోని రహదారులు ప్రైవేట్ వెంచర్లకే ?

. ప్రభుత్వ రహదారి వెంచర్ ప్రధాన అప్రోచ్‌గా వినియోగం
అసైన్‌మెంట్ భూమి సరిహద్దులు చెరిపివేత ఆరోపణలపై స్థానికుల ఆందోళన
రైతుల ఫిర్యాదులు, అధికారుల మౌనం
ప్రభుత్వ నిధులతో వేసిన రోడ్ల ప్రయోజనం వెంచర్లకే!



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని ముని దేవుని పల్లి గ్రామ శివారులో ఉన్న 92 సర్వే నంబర్ పరిధిలో ప్రైవేట్ వెంచర్ యజమానులు ప్రభుత్వ అసైన్‌మెంట్ భూమిని కొంతవరకు ఆక్రమించారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా భారీ ప్రైవేట్ వెంచర్లు ఏర్పాటు చేయబడిన నేపథ్యంలో, వాటికి డిటిసిపి అనుమతులు ఉన్నాయి . స్థానికంగా పరిశీలిస్తే, ఈ వెంచర్లు గేటెడ్ కమ్యూనిటీ అనుమతులు లేవని గ్రామపంచాయతీ అధికారులు చెబుతున్నారువాస్తవానికి, ఈ వెంచర్లకు వెళ్లే ప్రధాన అప్రోచ్ రోడ్లు ప్రభుత్వ నిధులతో వేసిన

మిగతా 2 లో..

# రాష్ట్ర అభివృద్ధికి నాంది...

## కేటీఆర్ చేతుల మీదుగా హ్యావెల్ కెమిస్ట్రీ ల్యాబ్ ప్రారంభం...




**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మండల పరిధిలోని సుల్తాన్పూర్ మెడికల్ డివైసెస్ పార్కులో హువేల్ సంస్థ ఏర్పాటు చేసిన నూతన కెమిస్ట్రీ ల్యాబ్ ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావు (కేటీఆర్) శుక్రవారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... తెలంగాణ మెడికల్ డివైసెస్ పార్కు ఏర్పాటు వెనుక

మిగతా 2 లో..

# విద్యార్థులు ఒక లక్ష్యంతో చదవాలి

## జిల్లా కలెక్టర్ కె హైమావతి

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

విద్యార్థులు మంచి అలవాట్లతో క్రమశిక్షణతో ఒక లక్ష్యం పెట్టుకుని చదవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, వంటలు రుచికరంగా

మిగతా 2 లో..



# ఐబీ గెస్ట్ హౌస్ గోడను తొలగించి రోడ్డును వెడల్పు చేయండి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మిగతా 2 లో..

# నిబంధనలను పక్కన పెట్టిన ఇంద్రేశం బిల్డింగ్లు...

ఇద్దేశంలో అక్రమ నిర్మాణాల జాతర...
పర్మిషన్ గ్రౌండ్ ప్లేస్ 2... నిర్మించేది గ్రౌండ్ ప్లస్ 5..
వసూళ్ల జాతరలో మునిగి తేలుతున్న టౌన్ ప్లానింగ్ విభాగం...
పట్టించుకోని మున్సిపల్ కమిషనర్...




**పటాన్ మేజర్ న్యూస్**

ఇంద్రేశం ఈ పేరు చెబితే చాలు అక్రమ నిర్మాణాలకు అడ్డా అని స్పష్టంగా చెప్పవచ్చు. అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మించి అందిన కాడికి దోచుకోవడం ఇక్కడి బిల్డర్లకు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు వెన్నతో పెట్టిన విద్య అని పేర్కొనవచ్చు. కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఇక స్థానిక నియోజకవర్గ లీడర్లకు అక్రమ అర్హులు బుట్ట చెబుతుండడంతో అక్రమ నిర్మాణాలు మీద ఈగ కూడా వాలడం లేదు, మాఫియా వలే అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అవినీతిలో కోల్కపోవడంతో అక్రమ నిర్మాణాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి. పటాన్చెరువు నియోజకవర్గం ఇంద్రేశం పేరు చెప్తే చాలు అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ ఇంద్రేశమే కదా అని సర్వత్ర చర్చించుకోవడం సర్వసహాజం. నిర్మాణ అనుమతులు ఘోరం తైతే నిర్మించేది కొండంత అన్నట్లు ఇక్కడి అనుమతులు చూస్తే క్లారిటీ వచ్చేస్తుంది. ఇంద్రేశం గ్రామంలో అక్రమ నిర్మాణాలు పడటం లేదు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగల్ స్పందించి

మిగతా 2 లో..

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

తాడ్దాన్ పల్లి, సుల్తాన్పూర్ పాఠశాల ఆకస్మిక సందర్శన
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి.
తాడ్దాన్ పల్లి,లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పరిశీలన.
పి. ప్రావిణ్య జిల్లా కలెక్టర్.



# నిబంధనలను పక్కన పెట్టిన ఇంద్రేశం బిల్డింగ్లు...



(మొదటి పేజీ తరువాయి..)

ఇంద్రేశం గ్రామంలో నిర్మితమవుతున్న అక్రమ నిర్మాణాలకు చెక్ పెట్టే వారిని నేల కూల్చాల్సిందిగా సర్వత్ర డిమాండ్ చేస్తున్నారు..అనుమతులు గోరంత నిర్మాణాలు కొండంత... ఇంద్రేశం గ్రామ పంచాయతీ పరిధిలో ఎక్కడ చూసినా ఆకాశ ఆర్మర్శలు దర్శమిస్తున్నాయి. గ్రౌండ్ ప్లస్ రెండంతస్తుల నిర్మాణానికి అనుమతులు తీసుకుని ఏకంగా గ్రౌండ్ ఫ్లోర్ అంతస్తులు నిర్మిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. గ్రౌండ్ ఫ్లోస్ రెండు అంతస్తులకు మించి అంతస్తులు కు హెచ్ఎండిఏ నుండి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. హెచ్ఎండిఏ నుండి నిర్మాణ అనుమతి పొందాలంటే కాలయాపన ఖర్చుతో పాటు సెట్ బాగ్స్ మార్ట్ గేజ్ చేయాల్సి వస్తుంది. ఈ తలనొప్పులు ఎందుకని బిల్డర్లు మనీ మేనేజ్ చేసి అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు పట్టించుకోని అక్రమ నిర్మాణాల భరతం పట్టాలి అని వేడుకుంటున్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

.ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం చౌటకూర్ మండలం తాడ్దాన్ పల్లి, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేద్రం ను సుల్తాన్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి చదువు, ప్రతిభా స్థాయిని తెలుసుకున్నారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. రోజూ విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పోషకాహార సమస్యల పరిష్కారం కోసం నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. సుల్తాన్పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు . పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు.



# ఐబీ గెస్ట్ హౌస్ గోడను తొలగించి రోడ్డును వెడల్పు చేయండి

(మొదటి పేజీ తరువాయి..)



బైపాస్ రోడ్ వెడల్పు లో భాగంగా ఐ బి గెస్ట్ హౌజ్ సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్గోడ ను తొలిగించి వెడల్పు చేయాలని జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. ఐబి నుండి మొదలుకొని ఆర్డీవో క్యాంప్ కార్యాలయం వరకు రోడ్ వెడల్పు లో భాగంగా ప్రైవేట్ ఆస్తులకు నష్టం జరగకుండా రోడ్డు వెడల్పు జరగాలన్నారు. ఐ బి గెస్ట్ హౌస్ మొదలుకొని బసవేశ్వర విగ్రహం వరకు కొనసాగుతున్న బైపాస్ రోడ్ పను ల్లో వేగం పెంచాలని ఆయన అధికారులకు సూచించారు. పనుల జాప్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని, నిర్ణీత సమయం లో పనులు పూర్తి కావాలన్నారు.

# అసైన్మెంట్ భూముల్లోని రహదారులు ప్రైవేట్ వెంచర్లకే ?

(మొదటి పేజీ తరువాయి..)

పంచాయతీ రోడ్లే. అసైన్మెంట్ భూముల గుండా వెళ్లే ఈ రహదారులను వ్యవసాయదారుల ప్రయోజనార్థం నిర్మించినప్పటికీ, ప్రస్తుతం అవి ప్రైవేట్ వెంచర్లకే ప్రయోజనం చేకూరుస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం, 92 సర్వే నంబర్ ప్రభుత్వ భూముల అంచులపై ప్రహరీ గోడలు కట్టడం, భూమి సరిహద్దులు చెరిపివేయడం వంటి చర్యలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తున్నారు. దీనిపై గ్రీవెన్స్ సెల్కి మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు స్థల స్థాయిలో తనిఖీలు జరగలేదని గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికార వర్గాలు మాత్రం "అసైన్మెంట్ భూమి ఆక్రమణకు సంబంధించిన వివరాలు పరిశీలనలో ఉన్నాయని, అవసరమైతే స్థల సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని" పేర్కొన్నాయి. రైతులు మాత్రం "ప్రభుత్వ భూమి పరిరక్షణలో అధికారులు చురుకుగా ఉండాలి, ప్రజా రహదారులు ఎవరికీ వ్యక్తిగత వాడకానికి దుర్వినియోగం కాకూడదని" విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థులు ఒక లక్ష్యంతో చదవాలి

(మొదటి పేజీ తరువాయి..)



వండాలని, నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని సూచించారు. అనంతరం పుల్లూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి ఓపీ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. రాత్రి వేళల్లో హాస్పిటల్ కి వచ్చిన రోగులకు ఓపికగా వైద్యం చేయాలని వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ం

# రాష్ట్ర అభివృద్ధికి నాంది...

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్న ఉద్దేశాన్ని ఆయన వివరించారు. మన దేశంలో 80 శాతం మనం వాడే మెడికల్ పరికరాలన్నీ కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. పరిశోధనలు కొత్త మైలురాయి హ్యూవేల్ కెమిస్ట్రీ ల్యాబ్ ఆవిష్కరణ చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఆధునిక సాంకేతికతతో రూపుదిద్దుకున్న ఈ ల్యాబ్ రసాయన పరిశోధనలో కొత్త దిశగా నిలవనుంది. యువ శాస్త్రవేత్తలకు పరిశోధన ఆవిష్కరణలకు అవకాశం కల్పించడం ఉంది. తెలంగాణలో పరిశ్రమల అభివృద్ధితోపాటు సైన్స్ టెక్నాలజీకి కొత్త ఊపు ఇస్తుందని కేటీఆర్ అన్నారు. కోవిడ్ సమయంలో హ్యూవెల్ కృషికి కేటీఆర్ ప్రశంసల జల్లు కురిపించారు. కోవిడ్ సమయంలో ఆర్టిపిసిఆర్ టెస్టులకు కోవిడ్ కిడ్స్ కు విపరీతమైన డిమాండ్ ఉండేదని ఆ రోజుల్లో టేస్ట్ కిట్టు కావాలంటే చాలా పెద్ద ఎత్తున ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని కేటీఆర్ గుర్తు చేశారు..కోవిడ్ సమయంలో ఆర్టిపిసిఆర్ కిట్టు వంటి ఉత్పత్తుల ద్వారా ధరలు తగ్గించి సామాన్యుడికి మేలు చేసే పరిశోధనలు కార్యక్రమాలు చేస్తున్నందుకు కేటీఆర్ హ్యూ వెల్ పరిశ్రమ బృందాన్ని అభినందించారు..ఈ కార్యక్రమంలో శాంత బయోటెక్ ఎండి వరప్రసాద్ రెడ్డి, హ్యూ వెల్ సంస్థ ఎండి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పి ఆర్ సి వెంటనే అమలు చేయాలి



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

పీఆర్సీ అమలు చేసి పెండింగ్ లో ఉన్న డీఏ లు వెంటనే విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలో టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వంతో పాటు విద్యారంగ సమస్యల సేకరణలో భాగంగా ముండ్రాయి రాజగోపాల్ పేట. పాలమాకుల, బద్దిపడగ, మగ్దుంపూర్, నంగునూరు, నర్మెట, అంక్షపూర్ తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023 జులై నుండి అమలు కావలసిన పీఆర్సీ అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం చేకూరుస్తోందన్నారు. వెంటనే పీఆర్సీ అమలు చేసి పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న మండల విద్యాధికారులు, జిల్లా ఉప విద్యాధికారుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. తద్వారా పాఠశాల పర్యవేక్షణ చేయాలే తప్ప ఉపాధ్యాయుల ద్వారా చేయడం సరైన చర్య కాదన్నారు. దీనివల్ల విద్యా బోధనకు ఆటంకం కలుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ఎనిమిది నెలల నుండి వేతనాలు రావడం లేదనీ వెంటనే జిల్లా కలెక్టర్ వేతనాలు విడుదల చేయాలని కోరారు. పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం మాట తప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. పెండింగ్ బిల్లుల కొరకు ప్రతి నెలా రూ.700 కోట్లు ఇస్తామని టీ జీ ఈ జే ఏ సీ నాయకులకు హామీ ఇచ్చి రెండు నెలలు మాత్రమే చెల్లించారన్నారు. ఆగస్టు నెలలో సుమారు రూ.200 కోట్ల జీ పీ ఎఫ్ బిల్లులు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నారని వాపోయారు. సెప్టెంబర్ నెల బకాయిలు విడుదల చేయలేదన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక గది, తరగతి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. అయిదు వేల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయిన ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల సస్పెన్షన్ గురైన బద్దిపడగ ప్రధానోపాధ్యాయురాలిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధి కనబరచకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎ.సత్యనారాయణ, జి.శివాజి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొన్నమల్ల హరికృష్ణ, పొట్లపల్లి నాగయ్య, జిల్లా కౌన్సిలర్లు పి.రాజు, నంగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, గిరి తిరుపతి, రాజమౌళి, అంబిక, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి ,జారిపడిన మహిళ మృతి.

**వట్టుపల్లి సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని నాగులపల్లి గ్రామ శివారులో బైకు అదుపుతప్పి జారి క్రిందపడిన మహిళ మృతి చెందినది. రాయికోడు మండలం గ్రామం ఎంకేపల్లి కిచెందిన పడకంటి శివకుమార్ భార్య పుష్పలత, 32, కుమార్తె శ్రీవల్లి తో కలసి బైకుపై అందోల్ గురుకుల పాఠశాలకు వెళ్ళుచున్నారు .బైకు అదుపుతప్పి కింద పడ్డారు .గాయాలపాలైన పుష్పలతను 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా! మార్గమధ్యలో మృతి చెందినది .భర్త శివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ,వట్టిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ లవ కుమార్ తెలియజేసినారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన రాజనర్సింహ ఫౌండేషన్ అధినేత త్రిష రాజనర్సింహ

**మేజర్ న్యూస్ పుల్కల్**



మండల పరిధిలోని ఎస్ ఇటిక్యాల గ్రామం లో గజ్జాడ వంశీ ఆకస్మిక మరణం గ్రామ పెద్దలధార మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారికి మరియు త్రిష మేడం దృష్టికి తీసుకుపోగానే తక్షణ సహాయంగా అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందించడం జరిగింది వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఇటిక్యాల గ్రామం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల లక్ష్మణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ లింగం. సత్తిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల అరెస్టుతో బీసీ రిజర్వేషన్లను అడ్డుకోలేరు....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అమలుపై అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజ్ భవన్ ముట్టడికి బయలుదేరుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, సిపిఎం మండల కార్యదర్శి ఎండి షఫీ, సిపిఎం మండల నాయకులు పిట్టల నరేష్, నారదాసు కనకయ్య, వేల్పుల విజయ్ కుమార్, లను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా ఆలేటి యాదగిరి మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్ల అమలుపై కేంద్ర ప్రభుత్వం రెండు నాలుకల ధోరణి అవలంబిస్తుందని ఆయన మండిపడ్డారు. బిజెపి పార్టీ రాష్ట్రంలో ఒక పాట కేంద్రంలో ఒక పాట పాడుతూ బీసీ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లు కేంద్రం మెడలు వంచైన రిజర్వేషన్లు సాధిస్తామని ఆయన తెలిపారు.



## న్యాయమూర్తిపై దాడి అనాగరికం

**హుస్నాబాద్, మేజర్ న్యూస్ :**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి పూర్తిగా అనాగరికమైన చర్య అని, దాడికి కారకులైన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం హుస్నాబాద్ తహసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాకేష్ కిషోర్ అనే న్యాయవాది మతోన్మాదంతో ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడని అన్నారు. ఇది రాజ్యాంగాన్ని ఘోరంగా అవమానపరచడం అన్నారు. రాకేష్ కిషోర్ ను, అతన్ని ప్రోత్సహించిన మతోన్మాదులను చట్టపరంగా కఠినంగా శిక్షించి రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొలుగూరి అశోక్, ఎంఎస్పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ లక్ష్మీనారాయణ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల ప్రకాష్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం మాట్ల వెంకటస్వామి మాదిగ సీనియర్ నాయకులు తామస్ చెన్నై రవి బోయిని రాజశేఖర్ పెండ్యాల కుమారస్వామి రంగు సంపత్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పించాకే ఎన్నికల నిర్వహించాలి..

**తోగుట,**

బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే, ఎన్నికల నిర్వహించాలని, గత రిజర్వేషన్లతో పద్ధతిలో ఎన్నికల నిర్వహిస్తే ఎన్నికలు బహిష్కరిస్తామని, రేపటి బందు విజయవంతం చేయాలని, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్ అన్నారు, మండల కేంద్రమైన తోగుట ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తోగుట మండల 42% రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షుడిగా పాతుక్కుల వెంకటేశం, కన్వీనర్ గా ఆక్కారం సత్తయ్యలు గౌరవాధ్యక్షుడుగా ఆల్వాల కృష్ణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఊళ్లెంగల సాయి ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా సిరినేని గోవర్ధన్, చిక్కుడు చంద్రం ముదిరాజ్, కార్యదర్శులు చిప్ప నర్సింలు, వెల్పుల స్వామి, సంయుక్త కార్యదర్శి పిట్ల సత్తయ్య, సుతారి రమేష్, కార్యవర్గ సభ్యులు కంకణాల నర్సింలు, భోదానం కనకయ్య, కుర్మ యాదగిరి, ముడికే స్వామి, సంఘం భరత్, రాముల రామ్మెల్లఅనిల్, భాస్కర్ గౌడ్, దేవుని పోచయ్య, బోయిని బాలరాజ్, కాముని లక్ష్మీనారాయణ, గొడుగు ఐల్లయ్య, బుర్ర నర్సింహులు, ఆత్మకూరు శ్రీకాంత్ యాదవ్ ఐలుగొండ చంద్రశేఖర్ గౌడ్గౌడ్ బట్టి కాడి సురేష్, బొడ్డు తిరుపతి, నరసింహులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా తెలిపారు,



## మోడల్ స్కూల్, హాస్టల్ ను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**మునిపల్లి మేజర్ న్యూస్:**



మండల కేంద్రమైన మునిపల్లి మోడల్ స్కూల్ ను శుక్రవారం నాడు స్థానిక సంస్థల సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల, హాస్టల్ లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అంటూ విద్యార్థులను అడగగా.. తాగునీటితో ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పంచాయతీరాజ్ డిఇతో ఫోన్ లో మాట్లాడి.. మోడల్ స్కూల్లో హాస్టల్ లో నెలకొన్న నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మునిపల్లి ఎస్సీ బాలురు హాస్టల్ ను తనిఖీ చేసి ప్రహరి గోడ నిర్మాణ పనులు, మరుగుదొడ్లు, వంట, తరగతి గదులను పరిశీలించి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. ఆయన వెంట రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఎమ్మార్వో గంగాభవాని, ఎంపీడీవో హరినందన్ రావు, డిప్యూటీ ఎమ్మార్వో ప్రదీప్, ఎంఈఓ భీమ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి రాజకుమార్, ఎస్సీ బాలరు హాస్టల్ వార్డెన్ రామప్ప తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల ఎన్ఎస్ఎస్ సేవలు అభినందనీయం

## గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య




**జిన్నారం మేజర్ న్యూస్:**

గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఆరోగ్యం పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు అభినందనీయమని గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య అన్నారు. నగరంలోని పద్మారావు నగర్ సర్దార్ పటేల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మున్సిపల్ కేంద్రంలో వారం రోజులపాటు నిర్వహించే ఎన్ ఎస్ ఎస్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పార్కులో పచ్చదనం పరిశుభ్రత అంశాలపై క్యాంపు ద్వారా విద్యార్థులు చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా విద్యార్థులకు అనేక విషయాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. సామాజిక స్పృహతో పాటు సేవాభావం పెంపొందుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రత శ్రమదానం కార్యక్రమాలను చేపట్టిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం ప్రతినిధి బాబు, రాజేశ్వర్, మున్సిపల్ అధికారులు, నరసింహారాజు , మధుసూదన్ రెడ్డి, సిబ్బంది, కళాశాల విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# మీడియా స్వేచ్ఛను హరించడం..ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమే

**కూటమి ప్రభుత్వం సాక్షిపై కక్ష సాధింపు చర్యలకు దిగడం సిగ్గుచేటు**

**సాక్షి ఎడిటర్, జర్నలిస్టులను వేదించడం మానుకోవాలి**

**జోగిపేటలో జర్నలిస్టు, ప్రజాసంఘాల నాయకుల నిరసన**



**అందోల్ మేజర్ న్యూస్:**

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నందుకు సాక్షి మీడియా సంస్థపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతూ.. మీడియా స్వేచ్ఛను హరించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని జర్నలిస్టు సంఘాలు నాయకులు ఎ.రాంబాబు, హెచ్.ప్రదీప్‌గౌడ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం 'సాక్షి' ఎడిటర్ ధనుంజయరెడ్డికి నోటీసుల పేరుతో వెదించడాన్ని ఖండిస్తూ శుక్రవారం జోగిపేటలో జర్నలిస్టులు, సిపిఐ, మాల మహానాడు నాయకులు నిరసన తెలిపారు. ర్యాలీగా వెళ్లి తహసీల్దారు మధుకర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే హక్కు తప్పొప్పులను వెలికితీసే హక్కు సమాజంలో మీడియాకు ఉందని వారి హక్కులను, స్వేచ్ఛను హరించేలా ఏపి కూటమి ప్రభుత్వం వ్యవహరిండం సిగ్గుచేటని మీడియా సంస్థలపై కేసులు పెట్టడం గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేదన్నారు. నకిలీ మద్యం మాఫియా ఆగడాలను బయటపెడుతున్నందుకే కక్షసాధింపుగా సాక్షి కార్యాలయానికి వెళ్లి పోలీసులు హల్‌చల్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నించాలని పదేపదే చెప్పే డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన 'సాక్షి'పై కక్షపూరిత వైఖరితో వ్యవహరించడం పట్ల మీ వైఖరి చెప్పాలన్నారు. మీడియా పట్ల ప్రభుత్వాలకు గౌరవం ఉండాలన్నారు. మీడియా సంస్థలను, ప్రతినిధులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలు ఎక్కువ రోజులు మనుగడ సాగించలేవన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని కూటమి సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ వేదింపులకు పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. ప్రచురితమైన కథనంలో ఏమైనా లోపాలుంటే వివరణ ఇస్తే సరిపోతుంది, కానీ రాజకీయాలు చేయడం వలన ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారో ఆలోచించుకోవాలన్నారు. పత్రికలో ఏదైనా వార్త వస్తే దానిపై అభ్యంతరాలుంటే వివరణ కోరడం లేదా రిజాయిండార్ ఇవ్వడం ఆనవాయితీ కాగా.. అందుకు భిన్నంగా ఏకంగా పోలీసులను అడ్డుపెట్టుకొని నాలుగు రోజుల వ్యవధిలోనే మూడు రోజులు 'సాక్షి' కార్యాలయానికి వెళ్లి ఎడిటర్ ను వేదించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఒక వార్త విషయంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఏకంగా ఎడిటర్ పై పోలీసు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా మీడియా స్వేచ్ఛను హరిస్తూ పోలీస్ కేసులు పెడితే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఫయాక్, గాజుల పవన్, శ్రీను, అశోక్, శ్రీశైలం, సంతోష్, రాజు, రాజేష్, కుమార్, ఉమాశంకర్, సందీప్, రాజు, నర్సింలు, సుమన్, అనిల్‌చారి, నాగేష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక స్వేచ్ఛను హరించడం సరికాదు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టి పత్రిక స్వేచ్ఛను అడ్డుకోవలనుకోవడం సరికాదని జర్నలిస్ట్ సంఘాల నాయకులు రమేష్, విట్టల్, సాయిరాం శెట్కార్ లు అన్నారు. ఎడిటర్ పై కేసుల నమోదును నిరసిస్తూ నల్లబ్యాడ్జిలు ధరించి తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. తహసీల్దార్ ఆశజ్యోతికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఏపి ప్రభుత్వ పెద్దల వత్తిడి తోనే ఎడిటర్ పై వరుసగా కేసులు పెట్టి, నోటీసులు జారీ చేస్తున్నారని ఆరోపించారు. ఎడిటర్ పై కక్ష పూరిత చర్యలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన మీడియా స్వేచ్ఛను హరించడం పై కుట్ర కోణం ఉందన్నారు. కలానికి సంకెళ్లు వేయాలనే ప్రభుత్వ కుట్రల పై నిరసన కొనసాగిస్తామన్నారు. ఈయొక్క కార్యక్రమం లో వివిధ పత్రికా విలేకరులు పండరి, ప్రశాంత్,ఆనంద్, శ్రీనివాస్,మ్యాతరి ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏ డిఈ మాధవరావు తెలిపారు. బొల్లారం పారిశ్రామికవాడలోనీ పలు ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని దీనికి వినియోగదారులు పారిశ్రామికవేత్తలు సంపూర్ణంగా సహకరించాలని కోరారు.



## అక్రమ నిర్మాణాల కూల్చివేత...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మండల పరిధిలోని అక్రమ నిర్మాణాలను తాసిల్దార్ వై .వెంకటేష్ జెసిబి తో నేలమట్టం చేశారు..సర్వే నంబర్ 993,992,991 ప్రభుత్వ భూముల్లో వెలసిన అక్రమ నిర్మాణాలను శుక్రవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వై.వెంకటేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టుతున్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి జెసిబి తో నేలమట్టం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టిన విక్రయాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కూల్చివేత కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శనివారం 18 అక్టోబర్ 2025

## నార్కోటిక్ డ్రగ్స్ తయారీపై కఠిన చర్యలు

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

జిల్లాలో ఎక్కడైనా ఇళ్లు, ఫ్యాక్టరీలు లేదా ఇతర ప్రాంగణాల్లో ం నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్స్టెన్సెస్ వంటి చట్టవిరుద్ధ మత్తు పదార్థాల తయారీ జరుగుతున్నట్లయితే వెంటనే సమాచారం ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా ఔషధ నియంత్రణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. రాము తెలిపారు.ఇలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వారు టోల్ ఫ్రీ నంబర్ 1800-599-6969 లేదా ఆయా జిల్లాల డ్రగ్ ఇన్స్పెక్టర్లకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నకిలీ లేదా నాణ్యత లేని మందులు మార్కెట్లోకి రాకుండా ఉండేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. చట్టవిరుద్ధంగా డ్రగ్స్ తయారీ, విక్రయాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## మీట్ మార్కెట్ పరిశీలించిన కార్పొరేటర్

**రామచంద్రాపురం మేజర్ న్యూస్**

రామచంద్రాపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రపురం లో ఉన్న జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న పురాతన మీట్ మార్కెట్ నూతనంగా నిర్మించడానికి సుమారు 2.00 కోట్ల నిధులు మంజూరు చేయించి,మోడల్ మీట్ మార్కెట్ గా నిర్మించడానికి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ ఎస్ఈ శంకర్,ఈఈ సురేష్,డిఈ కృష్ణవేణి,ఏఈ దివ్య తో కలిసి మీట్ మార్కెట్ స్థలాన్ని పరిశీలించి,ప్లానింగ్ వేసి త్వరగా పనులను ప్రారంభించాలి అని అధికారులకు ఆదేశించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.అలాగే త్వరలోనే పనులు ప్రారంభిస్తామని,ప్రజలకు అందుబాటులో ఉంచుతాం అని హామీ ఇచ్చారు.వారితో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని పోతులబొగుడ గ్రామ శివారులో గల తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ లో ,శుక్రవారం నాడు వట్టిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ లవ కుమార్ , సిబ్బందికలిసి, సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినారు .ఎస్సై లవ కుమార్ మాట్లాడుతూ 80% సైబర్ నేరాలు మొబైల్ ద్వారానే జరుగుచున్నవి అన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని ,సైబర్ నేరాలకు ,అక్రమాలకు పాల్పడుతున్నారు. విద్యార్థులు అవగాహన పెంచుకొని మోసాలకు గురికాకూడదు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలి. ఫోనే మన మిత్రుడు ఫోనే మన శత్రువు అన్నారు .కొందరు అజ్ఞాత వ్యక్తుల నుంచి రకరకాల మెసేజ్లు వస్తుంటాయి .వాటిని ఓపెన్ చేస్తే బ్యాంకులలో ఉన్న నగదు మాయం అవుతుంది. సామాజిక మాధ్యమాలలో తమ ఫోటోలు పెట్టవద్దు అన్నారు. విద్యార్థులు మంచిని ఆకర్షించాలి ,చెడును విడనాడాలి అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్సై లవ కుమార్, సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్ దీన,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# పశువుల ఆసుపత్రికి రిఫ్రిజిరేటర్ బహుకరణ



**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక పశువైద్య దవాఖానకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌరీ రెడ్డి, శ్రీధర్ రెడ్డి ఉచితంగా రిఫ్రిజిరేటర్ బహుకరించారు. పశువైద్యాధికారులు మందుల నిల్వ కోసం ఫ్రిజ్ అవసరమని తెలియజేయడంతో వెంటనే స్పందించి రిఫ్రిజిరేటర్ అందజేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, "తనకు పశువులంటే అపారమైన ప్రేమ ఉంది. స్వయంగా ఆవులను పోషిస్తున్నాను. పశువుల కోసం సేవ చేయడం ఆనందంగా ఉంది" అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి ఆసుపత్రికి చేర్లు బహుకరించారు.ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాలు వేసే కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "పశువుల సంక్షేమం కోసం దవాఖానకు అవసరమైన వస్తువులను ఉచితంగా ఇవ్వడం ఆనందంగా ఉంది. పశు గణాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది" అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, నాయకులు ప్రభాకర్, పశువైద్యాధికారులు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**రామచంద్రాపురం మేజర్ న్యూస్**



బీహెచ్ఈఎల్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమల అయ్యప్ప దేవాలయం వరకు అయ్యప్ప స్వాములు చేపట్టిన మహా పాదయాత్రను శుక్రవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, భక్తి భావం పెంపొందించడంలో అయ్యప్ప స్వామి మాలధారణ ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, సత్యనారాయణ, అమీన్పూర్ మున్సిపాలిటీకి చెందిన అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.



## నేటి బీసీ బంద్ ను విజయవంతం చేయాలి

**మునిపల్లి మేజర్ న్యూస్ :**



బీసీ వర్గాల హక్కుల సాధన కోసం శనివారం నిర్వహిస్తున్న బీసీ బంద్ లో మేధావులు, వ్యాపారవేత్తలు, బీసీ కుల సంఘాల నేతలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ చట్టబద్ధతలేని జీవో 9తో బీసీ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందన్నారు. అలాగే తొమ్మిదో షెడ్యూల్ పార్లమెంట్లో ప్రవేశపెట్టి బీసీల 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలన్నారు. 42 శాతం రిజర్వేషన్ కు రక్షణ కల్పించినట్లు అవుతుందని, ఈ ప్రక్రియ కోసం ఢిల్లీలో అఖిలపక్ష పార్టీల తో కలిసి యుద్ధం చేస్తేనే కేంద్ర ప్రభుత్వం దిగి వస్తుందన్నారు. ఈ బంద్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# సంగారెడ్డి లో జగ్గారెడ్డి

**పండుగ వ్యాపారం ఎట్లా జరుగుతోంది ?**

**దీపావళి పండుగ సందర్భంగా ప్రమిదలు, బొమ్మలు, పూలు అమ్ము తున్న చిరు వ్యాపారులతో జగ్గారెడ్డి మాట- ముచ్చట**



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

దీపావళి పండుగ సందర్భంగా సంగారెడ్డి పట్టణం లో ఐబి గెస్ట్ హౌస్ సమీపంలో పండుగ కోసం ఉపయోగించే బొమ్మలు, ప్రమిదలు , పూల దుకాణాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం జగ్గారెడ్డి ఐ బి నుండి వెళ్తుండగా చిరు వ్యాపారులకు చూసి కాసేపు ఆగి వారితో ముచ్చటించారు. బొమ్మలు, ప్రమిదలు ఎక్కడి నుండి తీసుకువస్తున్నారు? రోజూ ఎంత గిరాకీ అవుతుంది. ఎంత గిట్టుబాటు అవుతోంది అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. చివరగా వారి వద్ద నుండి బొమ్మలు, ప్రమిదలు కొనుగోలు చేశారు



## రేపు న్యాల్ కల్ రైతు వేదికలో పత్తి రైతులకు అవగాహన సదస్సు

**న్యాల్ కల్,సూర్య మేజరు న్యూస్:-**

రైతు వేదికలో ఉ:10.30గం. పత్తి సాగుచేసిన రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు మండల ఏఓ అభినాష్ వర్మ, ఏఈఓ హీనా రాథోడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు."కాటన్ కపాస్ యాప్ పైన" నిర్వహించే సదస్సుకు హాజరవ్వాలన్నారు. తన చరవాణి (మొబైల్ నంబర్)నంబర్ ను నమోదు చేసుకోవాలని,"కాటన్ కపాస్ యాప్" ద్వారా సమీపంలోని పత్తిమిల్లులో.."స్లాట్ బుక్" చేసుకోకపోతే విక్రయించడం వీలు కాదన్నారు. ఈ మేరకు స్థానిక పత్తి రైతులు తప్పనిసరిగా రైతు వేదికలో నిర్వహించే సమావేశానికి హాజరవ్వాలని సూచించారు.

# రాహుల్ ను ప్రధానిని చేయడమే ప్రతి ఒక్కరి కర్తవ్యం

- కష్టపడే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత గౌరవం
- పథకాలపై విస్తృత ప్రచారం చేసి పార్టీ పటిష్టతకు కృషి చేయాలి
- కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు జ్యోతి రౌటేలా



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసిన ఘన చరిత్ర పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీకి దక్కుతుండగా, ఆయనను ప్రధాని చేయడమే ప్రతి కార్యకర్త కర్తవ్యమని కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు జ్యోతి రౌటేలా పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్, వర్గల్ మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర కోఆర్డినేటర్లు జగదీశ్వర్ రావు, నజీర్ అహ్మద్, వరలక్ష్మి, సంతోష్ గుప్త, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డిలతో కలిసి ఆమె ప్రసంగించారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలని కోరారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, ఖర్గే ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీల నియామకం చేపడుతుండగా, ప్రతి కార్యకర్తలతో వ్యక్తిగత%శీ%గా మాట్లాడి అభిప్రాయం సేకరిస్తున్నట్లు చెప్పారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుండగా, కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో దోచుకోవడం, దాచుకోవడానికి పరిమితమైన గత ప్రభుత్వం ఖజానాను దివాలా తీయించిందని అన్నారు. త్యాగాలు కాంగ్రెస్ పార్టీకే సాధ్యపడుతుండగా, దివంగత ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించినట్లు గుర్తు చేశారు. పార్టీ శ్రేణులు క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి కార్యకర్త కాంగ్రెస్ కుటుంబ సభ్యులేనని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు క్రింది స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయమోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్త, మాజీ చైర్మన్ సలీం, ఎంపీపీ ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి, సీనియర్ నేతలు రమేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పోషిరెడ్డి, తమ్మలి శ్రీనివాస్, వేమారెడ్డి, ప్రభుదాస్ గౌడ్, కోన్యాల బాల్రెడ్డి, నర్సింహ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పోత్సాహకం అందజేసి అభినందించిన. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్



**దుబ్బాక, /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:**

ఈ నెల 14వ తేదిన ప్రజ్ఞాపూర్ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ జి ఎఫ్ వాలీబాల్ పోటీలలో మంచి ప్రతిభకనబరచి అండర్ 14 బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఖాజీపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వడ్ల సాహితి ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అభినందించారు.ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాజీపూర్ లో జరిగిన కార్యకుమంలో ముఖ్య అతిధి గా పాల్గోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సాహితి ని చైర్మన్ వెంకటయ్య అభినందించి 5000/- రూపాయలు ఆర్థిక పోత్సాహకం అందజేసారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు పాఠశాల ప్రధాతోపాధ్యాములు జగన్ మోహన్ రాజు,గ్రామస్థులు చిరంజీవి, బిక్షపతి,మండల విద్యాధికారి దోమకొండ అంజయ్య,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాలు రాజేందర్ ఉపాధ్యాములు లక్ష్మినర్సింలు,సుమకేశ్వర్ రెడ్డి జీవన్ కుమార్ స్వామి పదకే,ధన్ రాజ్,మధుసూధన్ రెడ్డి,పిడి సరేష్, దుబ్బరాజం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు కాంగ్రెస్ పిలుపు

**దౌల్తాబాద్,అక్టోబర్ 17:**



బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌తో శనివారం మండలంలో సంపూర్ణ బంద్‌ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ బీసీ బంద్‌కు మద్దతు తెలుపాలని ఆయన కోరారు. ఊరూవాడా కదలి బీసీ హక్కుల కోసం బలమైన సంకేతాన్ని ఇవ్వాలన్నారు. బంద్ సందర్భంగా శాంతియుతంగా వ్యవహరించాలని, అత్యవసర సేవలకు మినహాయింపు ఇవ్వాలని రాములు సూచించారు. బంద్ విజయవంతం చేసేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాసరావు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి,మాజీ సర్పంచ్ రైతన్న,ఆత్మ కమిటీ డైరెక్టర్ బొల్లం యాదగిరి, నాయకులు మైసిగారి శ్రీను, నర్సింలు,అంజగౌడ్,రాజు,యేసు,ఎల్లయ్య,హమ్జద్, శీనివాస్,రమేష్,రాంబాబు తదితరులున్నారు.

# ముగ్గురు పిల్లల నిబంధనలు తొలగించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**మర్కుక్ మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక సంస్థ ఎన్నికలలో ముగ్గురు పిల్లల నిబంధనను తొలగించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మార్కుకు మండల ముగ్గురు పిల్లల బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. 1995 ఇద్దరు పిల్లల కంటే అధికంగా ఉన్న వారికి స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అవకాశం లేకపోవడం మూలంగా అనేక మంది దూరం కావలసి వచ్చింది. అలాంటి కాలం చెల్లిన నిబంధనలు ఉపసమరించుకున్నందుకు, రాష్ట్ర క్యాబినెట్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్రోల నర్సింలు, తుమ్మ కృష్ణ ,కుంట సత్యం , పెంబర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నాల్ల నాగుల శ్వేత వెంకట్ చారి

**చేర్యాల:**

ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని,రైతులు కష్టపడి పండించిన పంటను దళారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నాల్ల నాగుల శ్వేత వెంకట్ చారి అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ నాల్లనాగుల శ్వేత -వెంకట్ చారి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్వేత వెంకట్ చారి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2,389, సాధారణ రకానికి చెందిన వడ్లకు రూ. 2,369 చెల్లిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామన్నారు. ధాన్యంను దళారులకు విక్రయించి మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య,సిఏ మలిపెద్ది సుజాత,దొడ్డి వెంకటేష్,శెట్టే యాదగిరి,బండారి నర్సయ్య,శెట్టే యాదయ్య, అనిల్,బండారి కనకయ్య,





# నేటి బీసీ బందును జయప్రదం చేయండి..

**దుబ్బాక మేజర్ న్యూస్:**

నేటి బీసీ బందును జయప్రదం చేయాలని స్థానిక దుబ్బాక గెస్ట్ హౌస్ లో బీసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో. పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాలన్నీ. బందుకు పిలుపునిచ్చినాయని. అందులో భాగంగా నేడు దుబ్బాక పట్టణంలో వాణిజ్య వ్యాపార సంఘాలు బందుకు సహకరించాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక లో ఉన్న అన్ని రాజకీయ పక్షాలు బీసీ సంఘాల నాయకులు. పాల్గొన్నారు.

# నేడు జరిగే బీసీ బంద్ కు సీపీఐ సంపూర్ణ మద్దతు

**చేర్యాల :**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు ఇచ్చిన బంద్ కు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం షెడ్యూల్ 9లో చేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి నేతలు మాట్లాడకుండా బీసీలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎంపీలు ఢిల్లీ వెళ్లి ప్రధాని వద్ద ఉద్యమం చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా బిజెపి దాటవేత ధోరణి చేస్తుందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు తప్పన్నారు. అక్టోబర్ 18న నేడు బీసీ సంఘాలు చేస్తున్న బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్టు తెలిపారు. చేర్యాల ప్రాంతంలో అన్ని మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు బందులో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నేడు న్యాల్ కల్ లో.."బీసీ సంఘం ఆధ్వర్యంలో బంద్"..!

**న్యాల్ కల్, సూర్య మేజర్ న్యూస్ :-**



వెనుక బడిన తరగతుల (బీసీ) అభ్యున్నతి కోసం దశాబ్దాలుగా పోరాటం సాగిస్తున్న బీసీ సంఘం జాతీయ నాయకుడు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర బంద్ పిలుపు మేరకు సంపూర్ణ మద్దతు పలుకుతున్నట్లు.. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు, న్యాల్ కల్ మండల బీఆర్ఎస్ నేత, మల్గి గ్రామ తాజా మాజీ సర్పంచ్ జడ్గొండ మారుతి ప్రకటించారు. ఈ నెల 18, శనివారం ఉదయం 9 గంటలకు న్యాల్ కల్ లోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నిర్వహించే "బంద్"కు మండలంలోని బీసీ సంఘాల నేతలు, కార్యకర్తలు, శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ హామీని నిలబెట్టుకోవాలని, ఇచ్చిన హామీని అమలు చేసి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి రాష్ట్ర ప్రజానీకానికి మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయక పోవడం కారణంగానే బీసీల "బంద్" కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. బంద్ లో భాగంగా శాంతియుతంగా చేపట్టాలని తెలిపారు

# కుకునూరుపల్లిలో యువతి అదృశ్యం....

**కుకునూరుపల్లి మేజర్ న్యూస్..**



యువతి అదృశ్యమైన ఘటన కుకునూరుపల్లి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బోడపట్ల పుష్పాంజలి(19)సం తండ్రి పోచయ్య,బాసర త్రిబుల్ ఐటీలో ఇంటర్ సీటు వచ్చింది.హాస్టల్ ఫుడ్ పడడం లేదని ఇంటి వద్ద ఉంటూ చదువుకుంటుంది. ఈనెల 16న రాత్రి భోజనం చేసి కుటుంబ సభ్యులతో నిద్రిస్తూ శుక్రవారం ఉదయం లేచి చూడగా పుష్పాంజలి కనిపించలేదు.స్నేహితులను బంధువులను విచారిస్తే మాకు కనబడలేదని అన్నారు.పుష్పాంజలి ధరించిన గ్రీన్ కలర్ పంజాబీ డ్రెస్, ఎత్తు(5,4) చామన చాయ కలర్ కలదు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# పిల్లల పట్ల ప్రేమ, ఓర్పు, జాగ్రత్తతో వ్యవహరించాలి

**సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:**



పిల్లల పట్ల ప్రేమ ఓర్పు జాగ్రత్తతో వ్యవహరించాలని సీడీపీవో శారధ అన్నారు. శుక్రవారం సిద్ధిపేట లో నిర్వహించిన ప్రాజెక్ట్ అంగన్వాడి హెల్పర్స్ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెల్పర్స్ రోజువారీ మెనూ ప్రకారం ఆహారం తయారు చేసి, పిల్లలకు సమయానికి పోషకాహారం అందించడం ఎంతో ముఖ్యమని సూచించారు. ప్రతి రోజు సెంటర్‌ను సమయానికి ఓపెన్ చేసి, శుభ్రపరచడం, పరిశుభ్ర వాతావరణం కల్పించడం పై దృష్టి పెట్టాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలతో మర్యాదగా, ఆదరాభిమానాలతో మెలగడం , వారికి అవసరమైన సూచనలు అందించడం అవసరమని అన్నారు. అనంతరం పోషణ మాసం ముగింపు ఉత్సవంలో భాగంగా హెల్పర్స్‌ను అభినందించి, సన్మానించి, యూనిఫాం లను పంపిణీ చేసారు. ఈ సమావేశంలో సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లలు విడుదలకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుతో పాటు మత్స్యకారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని నీటిమనరులైన చెరువులో కుంటలు ప్రాజెక్టులలో చేప పిల్లలు విడుదలకు చేయాల్సిన ఏర్పాట్లపై సన్నాహాక సమావేశం అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) చంద్ర శేఖర్ , మత్స్యశాఖ అధికారి మధుసూదన్, నీటి పారుదలశాఖ అధికారి జనార్దన్ ,డి పి ఓ సాయిబాబా లతో కలిసి నిర్వహించారు ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ చేప పిల్లల విడుదల ద్వారా మత్స్యకారుల కు ఆర్థికంగా ప్రయోజనం కలగడంతో పాటు వారి జీవన వారి జీవన విధానం బలోపేతం అవుతుందని తెలిపారు . జిల్లాలో మొత్తం 1025 సీజనల్ చెరువులు, అలాగే 79 దీర్ఘకాలంగా నీరు నిల్వ ఉండే చెరువులు ఉన్నాయని, వీటిలో . సింగూరు ప్రాజెక్టు, సదాశివపేట మండలం, తంగడపల్లి నీలగిరి ప్రాజెక్టులు, నారాయణఖేడ్ డివిజన్ , పరిధిలోని సిర్గాపూర్ మండలం లోని నల్లవాగు ప్రాజెక్టు, లలో చేప పిల్లల విడుదలకు అనుకూలమైన నీటి వనరులు పుష్కలంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.చేప పిల్లల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. మత్స్యశాఖ అధికారులు క్వాలిటీ చెక్ ప్రక్రియను ఖచ్చితంగా పాటించాలని, నాణ్యమైన చేప పిల్లలే చెరువుల్లో విడుదల చేయాలన్నారు. ఎంపీడీవోలు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, ప్రతి పంచాయతీ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించి ఈ కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ మత్స్యశాఖల అధికారులు బాధ్యతగా సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.మత్స్యశాఖ అధికారులకు సమన్వయం, రికార్డు నిర్వహణ, చెరువుల ఎంపిక, నీటి స్థాయిల పరిశీలన, విత్తనాల నాణ్యత వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. అధికారులు సమగ్ర ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.చేప పిల్లల విడుదల కార్యక్రమం, పారదర్శకంగా ఉండేలా మత్స్యకారుల సంఘాల సమక్షంలోనే చేప పిల్లలు నీటి వనరులలో విడుదల చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజా ప్రతినిధులను తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు,సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడి పోస్టుకు మారెళ్ల దరఖాస్తు....

**మద్దూర్/మేజర్ న్యూస్...**



కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడి పోస్టుకు భువనగిరి పార్లమెంటు యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి, శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. సిద్దిపేట జిల్లా అబ్జర్వర్ ఇంచార్జ్ ఏ ఐ సి సి పరిశీలకురాలు జ్యోతి రౌటేలా, కు డిసిసి అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు ఫారాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 నుండి కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తున్నానని. పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసినట్లు ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న తనకు డిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# ఇది న్యాయవ్యవస్థ పై దాడి...

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**




సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి. బిఆర్.గవాయి పై దాడిని ఖండిస్తూ ప్రధాన న్యాయమూర్తుల చేత దర్యాప్తు చేపట్టి నిందితుడిని శిక్షించాలంటూ శుక్రవారం తాహసిల్దార్ సుజాతకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చిన్నరాజీగాని కిషన్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి తరాలు మారిన తలరాతలు మారటం లేదన్నారు. ప్రభుత్వాలు మారిన దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు.ఇటువంటి దాడులు మళ్లీ పునరువృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థ గౌరవాన్ని, కాపాడాలని ప్రజాస్వామ్యంపై నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బండారి మల్లేశం రాజు మధు నరేష్ స్వామి కనకరాజు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విశ్లేషణాత్మకంగా చదివితేనే ఉన్నత శిఖరాలు చేరవచ్చు

## పి. ప్రావీణ్య, జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

విద్యార్థులు విశ్లేషణాత్మకంగా, ఆలోచనాత్మకంగా చదువుకుంటేనే ఉన్నతమైన లక్ష్యాలను సాధించగలరని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం సుల్తాన్పూర్‌లోని జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సివిల్ సర్వీస్ అనేది కేవలం పరీక్ష మాత్రమే కాదు, అది దేశ సేవకు దారి తీసే అవకాశమూ. అందుకే విద్యార్థులు ఈ పరీక్షలకు సన్నద్ధం కావడంలో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన వంటి అంశాలను అలవాటు చేసుకోవాలి అని సూచించారు. విద్యార్థులకు యూపీఎస్సీ, సివిల్ సర్వీసుల పరీక్షా విధానం, పేపర్ నమూనా, సబ్జెక్టుల ఎంపిక, సమాధానాల రాయడం వంటి అంశాలపై విపులంగా వివరించారు. సాధారణ అవగాహనతో పాటు సమకాలీన అంశాలపై అవగాహన పెంపు అవసరమని చెప్పారు. విశ్లేషణాత్మక ఆలోచనతో చదివే విద్యార్థి ఎప్పుడూ ప్రశ్నించేవాడిగా, కొత్త దారులు అన్వేషించేవాడిగా ఉండాలి అని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పరీక్షల కోసం కాకుండా ప్రతి సబ్జెక్టును లోతుగా, విశ్లేషణాత్మకంగా అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. లక్ష్య నిర్దేశం ఉన్నవారికి కష్టపడి చదవడమే విజయానికి మూలాధారం. మీరు ఏ రంగంలో ఉన్నా, సరైన ప్రణాళికతో, నిరంతర కృషితో ముందుకు సాగితే సివిల్ సర్వీసులు వంటి అత్యున్నత ఉద్యోగాలను సాధించడం సాధ్యమే అని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సహజంగా ఉండే విశ్లేషణాత్మకతను మరింత మెరుగుపరచుకుంటే, వారు యూపీఎస్సీ, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల్లో కూడా రాణించగలరని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు తమ మేధస్సును సృజనాత్మక దిశలో వినియోగించుకుంటే అనేక అవకాశాలు ఎదురవుతాయని వివరించారు. తన ప్రసంగంలో ఆమె గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న తేడాలు విద్యార్థుల లక్ష్యసాధనకు అడ్డంకిగా భావించవద్దని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ఈ కాలంలో ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు ఉన్నాయి. పట్టుదలతో, క్రమశిక్షణతో కృషి చేస్తే గ్రామీణ విద్యార్థులు కూడా ఉన్నతస్థాయికి చేరవచ్చు అని ఆమె ప్రోత్సహించారు. కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సివిల్ సర్వీసులు, యూపీఎస్సీ, గ్రూప్ పరీక్షల గురించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సవివరంగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పాండు , జేఎన్టీయూ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



బిసి 42శాతం రిజర్వేషన్ లు స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగ నియామకాల్లో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్ర బంద్ విజయ వంతం చేయాలని జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు, డీసీఎంస్ చైర్మన్ శ్రీ శివకుమార్ ఆదేశాల మేరకు 18న రాష్ట్ర వ్యాప్త బంద్ కార్యక్రమాన్ని ఆధ్వర్యంలో మండలంలో ప్రభుత్వ ప్రవేటు విద్యా సంస్థలు. అన్ని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, కిరాణం సూపర్ మార్కెట్స్, బస్సులు, ఆటోలు వాణిజ్య సంస్థలు, హెూటల్స్ ధాబా, పెట్రోల్ పంపులు తదితర వ్యాపార సంస్థలు బంద్ పాటించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి డిమాండ్ చేస్తూ బిసిలకు 42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం జరిగే రాష్ట్ర బంద్ ను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ బంద్ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు శనివారం ఉదయం 9.గంటలకు భవాని మందిర్ చౌరస్తా వద్దకు రావాలని పిలుపునిచ్చారు.



## స్వచ్ఛత పక్వాడపై విద్యార్థులతో ప్రతిజ్ఞ

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని సోలక్పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు. శుభ్రత ఆరోగ్యం చేతులు కడుక్కోవడం మాస్కులు వినియోగించడం వంటి అంశాలపై విద్యార్థులకు ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కల్పించారు. స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాలపై ప్రజలు తల్లిదండ్రులు విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ బంద్ కు గజ్వేల్ ముస్లింల సంపూర్ణ మద్దతు

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం అమలు చేయాలని బీసీ జెఏసి తల పెట్టిన తెలంగాణ బంద్ కు గజ్వేల్ ముస్లిం ల తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్న అన్ని గజ్వేల్ తంజిమల్ మజీద్ కమిటీ (టిఎంసి) అధ్యక్షులు సయ్యద్ మతిన్ తెలిపారు. గజ్వేల్ పట్టణంలో దుకాణాలు బంద్ కు సహకరించాలని వ్యాపారస్తులని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కొడుతున్నామని పిలుపునిచ్చారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి

### బీజేపీ నాయకులకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి సూచన

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ ఫథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్సీ చిన్నమలై అంజిరెడ్డి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం మిర్జాపూర్ బి గ్రామానికి చెందిన మంగలి లక్ష్మణ్ మంజూరైన రూ.17వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును భారతీయ జనతా పార్టీ న్యాల్కల్ మండల అధ్యక్షుడు గంగ్వార్ మల్లేష్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం నిరుపేదలకు వరంలాంటిందన్నారు. అందుకు సీఎంఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేసుకొని మెరుగైన వైద్యం చేయించుకోవాలన్నారు. ఏమైనా ఇబ్బందులు తమదృష్టికి తీసుకరావాలన్నారు.





## ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసినందుకు కృతజ్ఞతలు.....

**మద్దూరు/మేజర్ న్యూస్.....**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ పిల్లలు ఉన్నా కూడా పోటీ చేయచ్చని ఇద్దరు పిల్లలనిబంధనను కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేసినందుకు కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల సీనియర్ నాయకులు ఎఫ్ఎం షౌకత్ అలీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో ఏళ్ల నుండి ముగ్గురు పిల్లలు ఉన్న నాయకులు ఎంతో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను గెలిపిస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అందరి మన్ననలు పొందుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల జీవోను ఎత్తివేస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన తెలిపారు.

# విద్యార్థి వివేక్ మృతిపై పూర్తి నివేదికకు నెలరోజుల సమయం

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు



**హుస్నాబాద్, మేజర్ న్యూస్ :**

గురుకుల పాఠశాల విద్యార్థి వివేక్ మృతిపై పూర్తి నివేదిక వచ్చేసరికి నెలరోజుల సమయం పడుతుందని జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు తెలిపారు. ఆయన శుక్రవారం మండలంలోని జిల్లెలగడ్డ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. 8వ తరగతి చదువుతున్న సనాదుల వివేక్ ఈ నెల 7న పాఠశాల ఆవరణలో అనుమానాస్పదంగా మృతి చెందగా, విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘటనపై జిల్లా కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్ తో కలిసి ఏసీపీ సంబంధిత అధికారులు మరియు బాధిత తల్లితండ్రులను, తరగతి విద్యార్థులను విచారించారు. అనంతరం ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు మీడియాతో మాట్లాడుతూ, విచారణ నడుస్తుందని, పూర్తి నివేదిక ఇవ్వడానికి ఒక నెల రోజుల సమయం పడుతుందని, సంఘటన స్థలాన్ని కలెక్టర్, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని, అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, విచారణ అనంతరం దోషులను నిర్ధారించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగానికి పలు ఆదేశాలను జారీ చేశామని, తీసుకునే చర్యలను గురించి వారంలోగా తెలియజేస్తామని తెలిపారు. ఎక్కడైన లోటుపాట్లు ఉంటే తప్పకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, సీపీ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, హుస్నాబాద్ ఆర్డీవో, డీఎస్పీ, మెడికల్ సూపరింటెండెంట్, విద్యాలయ ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**



మెదక్ జిల్లా కోల్చారం మండల కేంద్రంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేశారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులను, భూ రికార్డులను, హాజరు పుస్తకాల్ని పరిశీలించారు. వివిధ భూ సమస్యలతో తహసీల్దార్ కార్యాలానికి వచ్చిన భూ బాధితులతో మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. భూ సమస్యలతో వచ్చిన ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారాన్ని సూచించాలన్నారు. భూ సమస్యల వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఈరోజు జరగబోయే బీసీ సంఘాల మద్దతు ప్రకటించిన కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు రేపు జరగబోయే బీసీ సంఘాల బందుకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఒక ప్రకటనలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగలగారి మల్లేశం గౌడ్ తెలిపారు..రాహుల్ గాంధీ తెలిపిన కామరెడ్డి బిసి డిక్లరేషన్ తరఫున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు బీసీలకు 42% రిజర్వేషన్లు ప్రకటిస్తూ జీవో జారీ చేసిన సందర్భంలో కొంతమంది రెడ్డి నాయకులు బీసీలకు కల్పించిన 42% రిజర్వేషన్లు తగ్గించాలని హైకోర్టులో కేసు వేసి స్టే తెచ్చిన సందర్భంలో తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల నాయకులు రేపు రాష్ట్రవ్యాప్తంగా బందును పిలుపునివ్వడం జరిగింది అతి బందుకు నరసాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి ఆదేశాల మేరకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ అట్టి బందుకు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడైనది.

# నేడు జరగబోయే బీసీ బందుకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు:

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**



నేడు జరగబోయే బీసీ బందుకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని, రాష్ట్ర బీసీ బందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ప్రజలు సహకరించాలని మండలబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సార రామా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు సాధ్యం కాని జీవోలతో బీసీ ప్రజలను మాయ మాటలు చెబుతూ కాంగ్రెస్ బీసీ లకు ఇచ్చిన హామీలన్ని నిలబెట్టుకోవాలని, రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించనీ వైఖరిని నిరసిస్తూ జీవో 9 ఆర్డినెన్సుపై రాష్ట్ర హైకోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా నేడు రాష్ట్ర బంద్ కు పిలుపును ఇచ్చిన నేపథ్యంలో ఈ బందుకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని, కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు నమ్మే రోజులు పోయాయని తెలుపుతూ ఈరోజు జరగబోయే బిసి బందుకు పూర్తి మద్దతు బిఆర్ఎస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలుపుతూ బిసి బందుకు పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.

# పేటలో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి..

**పెద్ద శంకరంపేట్..**



పెద్ద శంకరంపేటలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లను ఆయన పరిశీలించారు.. అనంతరం శివయ్య పల్లి గ్రామంలో రైతులకు పతి పంటపై కాటన్ కపస్ యాప్ పై అవగాహన కల్పించారు.. కాటన్ కపస్ పై స్లాట్ బుకింగ్ ద్వారా నమోదు చేసుకున్న తేదీలలో పత్తిని అమ్మకానికి తీసుకువెళ్లాలని రైతులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అఖిల్. పంచాయతీ కార్యదర్శి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# బీసీ రిజర్వేషన్ల కోసం ఐక్యంగా పోరాడుదాం..

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

బీసీల రిజర్వేషన్ల కోసం అందరూ కలిసి ఐక్యంగా పోరాడుదామని.. ఈనెల 18న తెలంగాణ. బందుకు అందరు సహకరించాలని నేషనల్ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి. విగ్రా%శీ% రాజన్ గౌడ్ అన్నారు.. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై తెలంగాణ రాష్ట్ర బంద్కు పిలుపునివ్వడం జరిగిందని ప్రతి ఒక్కరు బందుకు సహకరించాలని అన్నారు.. బీసీలకు సమాన హక్కులు సరైన ప్రాతినిథ్యం కల్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

# ఏడుపాయల వనదుర్గమ్మ దర్శనం పునరుద్ధరణ

## తగ్గిన మంజీర ప్రవాహం... 62 రోజుల తర్వాత తనివితీరా అమ్మను దర్శించుకుంటున్న భక్తులు..



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయం.. మంజీర ఏడుపాయలుగా చీలి ప్రవహించే ప్రాంతం.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి జలదిగ్బంధం వీడింది. 62 రోజులుగా అమ్మవారి ఆలయం జలదిగ్బంధంలోనే ఉన్న సంగతి విధితమే. భారీ వర్షాల నేపథ్యంలో సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని వదలడంతో వనదుర్గామాత ఆలయం సమీపంలో వున్న వనదుర్గా ప్రాజెక్టు పూర్తిగా నిండి పొంగిపొర్లింది.ప్రాజెక్టు పైనుంచి గంగమ్మ పరవళ్ళు తొక్కుతూ ఉధృతంగా దిగువకు ప్రవహించిన సంగతి తెలిసిందే. దీంతో వనదుర్గామాత ఆలయం ముందున్న ఏడు పాయల్లో ఒకటైన నదీపాయ ఉధృతంగా ప్రవహించడంతో అమ్మవారి ఆలయానికి భక్తుల రాకపోకలు స్తంభించాయి. దీంతో ఆగస్టు 14న అమ్మవారి ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేసిన విషయం విధితమే. వనదుర్గమ్మ ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ప్రతిష్టించి భక్తులకు అమ్మ దర్శనం కల్పించారు. 62 రోజుల తర్వాత శుక్రవారం నీటి ప్రవాహం పూర్తిగా తగ్గడంతో ఆలయంలోని చెత్తా చెదారాన్ని శుభ్రం చేసి వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అలంకరణ, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి దర్శనాన్ని పునః ప్రారంభించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ కార్యనిర్వాణా అధికారి చంద్రశేఖర్ సిబ్బంది సూర్య శ్రీనివాస్ ,ప్రతాపరెడ్డి, శ్రీనివాస్ శర్మ, శ్యామ్, బ్రహ్మచారి తదితరులు ఏర్పాట్లు చూశారు భక్తులు, సందర్శకులు నదీ పాయల్లో తనివితీరా పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గామాత దర్శనానికి బారులు తీరారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బీ.సీ రిజర్వేషన్ల అమలుకై రాష్ట్ర బందును విజయవంతం చేయాలి

**చేగుంట ::మేజర్ న్యూస్::**



– తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో 42% బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బందును విజయ వంతం చేయాలని చేగుంట మండల బీసీ ఐక్యవేదిక పిలుపునిచ్చింది. శుక్రవారం చేగుంట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ నాయకుల సమావేశం మాజీ జెడ్పిటిసి ముదాం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ల నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన బీసీలకు అన్ని రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్, బి.ఆర్.ఎస్, బి.జె.పి రాజకీయ పార్టీల సహకారంతో చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బందును బీసీ లందరూ కచ్చితంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొని బీసీల ఐక్యతను చాటారని కొనియాడారు. అదేవిధంగా రేపు శనివారం చేగుంట మండలంలో చేపట్టే బందును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ రావాల్సిందని పిలుపునిచ్చారు. బీసీల ఐక్యతను చాటేందుకు ఇది మంచి సమయమని, బీసీలు తమ యొక్క బలాన్ని ప్రదర్శించేందుకు ఇదే తరుణమని వారు పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్లను సాధించేవరకు బీసీలు పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్, బిజెపి పార్టీ మాజీ మండలాధ్యక్షులు చింతల భూపాల్, రెడ్డిపల్లి,రాంపూర్, మకరాజుపేట, పులిమామిడి మాజీ సర్పంచులు మంద బాల్ చంద్రం,కాశ బోయిన భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, రాజగోపాల్, రెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజా గౌడ్, చేగుంట హమాలీ సంఘం అధ్యక్షులు దుర్గి నరసింహులు, మాజీ అధ్యక్షులు సోమ పెద్ద వెంకటేష్, బీసీ నాయకులు సోమ సత్యనారాయణ, ముప్పిడి రవి,కటిక రాజేష్,శ్రీనివాస్, మురడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేడు. బీసీ రాష్ట్ర బంద్ కు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలి

**టేక్మాల్. సూర్య మేజర్ న్యూస్.**



జరిగే రాష్ట్ర బీసీ బంద్ కు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ప్రజలు సహకరించాలి అని %దీ=ా% జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ వ్యాపారస్థులను ప్రజలను కోరుతున్నారు రేవంత్ రెడ్డి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు

సాధ్యం కాని జీవోలతో బీసీ ప్రజలను మభ్యపెడుతున్నారూ కాంగ్రెస్ బీసీ లకు ఇచ్చిన హామీ ప్రకారం తన చిత్త శుద్ధిని చాటు కోవాలి రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్,రాష్ట్రపతి ఆమోదించనీ వైఖరిని నిరసిస్తూ జీవో 9 ఆర్డినెన్సుపై రాష్ట్ర హైకోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా ఈనెల 18న రాష్ట్ర బంద్ కు పిలుపును ఇచ్చిన నేపథ్యంలో. ఈ బంద్ కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువత కార్యదర్శి భాస్కర్ తెలిపారు. శుక్రవారం టేక్మాల్ మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు.భారత దేశ ఆర్థిక, రాజకీయ, సాంఘిక అసమానతల కారణంగా 1952లో రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారని, ఈ మేరకు ఆయా వర్గాలకు సాంఘిక ఉపశమనం కొంత కలిగిందన్నారు. ఉద్యోగ, విద్య, రాజకీయ పదవులలో కొంత భాగం లభించిందని, దానితో సామాజిక పొందికలో కొంత భాగం అయ్యారని తెలిపారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు అందులోని మరింత వెనకనున్న వారికి సామాజిక న్యాయం జరగాలని, దానికి ఆయా జనాభా ప్రాతిపదికగా వర్గీకరణ జరగాలన్నారు. ఈ నేపథ్యంలో 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న చిత్త శుద్ధితో బీసీ న్యాయం చేయాలి బంద్ కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు నాయికోటీ భాస్కర్ తెలిపారు.

# ఈ సారు మాకొద్దు... అంటూ విద్యార్థులు పాఠశాల ముందు ధర్నా

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**



విద్యార్థుల పట్ల అమర్యాదగా నడుచుకుంటున్న ఉపాధ్యాయుడు శ్రీకాంత్ సారు మా పాఠశాలకు వద్దంటూ విద్యార్థులు ఎదురు తిరిగిన ధర్నాకు దిగిన వైనం మండల పరిధిలోని కన్నారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కన్నారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఫిజిక్స్ టీచర్ శ్రీకాంత్ మాకొద్దంటూ శుక్రవారం పాఠశాల ముందు తల్లిదండ్రులతో కలిసి పాఠశాల ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. ఉపాధ్యాయిని వెంటనే బదిలీ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి పాఠశాల గేటు ముందు బైఠాయించి ఉపాధ్యాయునికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ తల తిక్కల సారు మాకొద్దు అంటూ విద్యార్థులు అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఫిజిక్స్ ఉపాధ్యాయుడు శ్రీకాంత్ ప్రవర్తన బాగాలేదని విద్యార్థులతో సైకోలా వ్యవహరిస్తున్నాడని అన్నారు. తరగతిలో విద్యార్థులను మరొక విద్యార్థితో కొట్టిస్తారని దీంతో గురువారం సంతోష్ అనే విద్యార్థికి కళ్ళ భాగంలో వాచిపోయిందని అన్నారు. గతంలో జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేస్తే పాఠశాలను సందర్శించి ప్రవర్తన మార్చుకోవాలని సూచించినప్పటికీ టీచర్ మాత్రం మారలేదని అన్నారు. పాఠాలు సరిగా బోధించాడని మండిపడ్డారు వెంటనే ఇలాంటి సారును మా పాఠశాల నుండి పంపించాలని వేడుకున్నారు. ఇదే విషయమై ప్రధానోపాధ్యాయులు శేషాద్రి కుమార్ ను వివరణ కోరగా సదరు ఉపాధ్యాయుడు పాఠశాల పనులను తనకు నచ్చిన విధంగా వ్యవహరిస్తాడని అన్నారు. పలుమార్లు ప్రవర్తన మార్చుకోవాలని సూచించినప్పటికీ ఎలాంటి మార్పు లేదని ప్రిన్సిపాల్ తెలిపారు. ధర్నా వద్దకు మాజీ సర్పంచ్ దివ్య మహిపాల్ రెడ్డి చేరుకొని జిల్లా విద్యాధికారితో ఫోన్లో మాట్లాడి వెంటనే పాఠశాల నుండి శ్రీకాంత్ టీచర్ ను బదిలీ చేయాలని వినతిపత్రం గ్రామస్తులుతో కలిసి ప్రిన్సిపాల్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈరోజు జరగబోయే బీసీ బందుకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**

ఈరోజు జరగబోయే బీసీ బందుకు బి ఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు రాష్ట్ర బీసీ బంద్ కు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ప్రజలు సహకరించాలి అని బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ తెలిపారు రేవంత్ రెడ్డి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు సాధ్యం కాని జీవోలతో బీసీ ప్రజలను మాయ మాటలు చెబుతూ కాంగ్రెస్ బీసీ లకు ఇచ్చిన హామీ అన్ని హామీలను నిలబెట్టుకోవాలిరాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్,రాష్ట్రపతి ఆమోదించనీ వైఖరిని నిరసిస్తూ జీవో 9 ఆర్డినెన్సుపై రాష్ట్ర హైకోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా నేడు రాష్ట్ర బంద్ కు పిలుపును ఇచ్చిన నేపథ్యంలో. ఈ బంద్ కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ శుక్రవారం కొల్చారం మండల కేంద్రంలో ఒక ప్రకటన లో తెలిపారు కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు నమ్మే రోజులు పోయాయని తెలుపుతూ ఈరోజు జరగబోయే బిసి బందుకు పూర్తి మద్దతు బి ఆర్ ఎస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలుపుతూ బిసి బందుకు పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు.

## బీసీ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు

### నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి :

కొల్చారం మేజర్ న్యూస్.........



నర్సాపూర్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఈ నెల 18న బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించడానికి, వారికి న్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. బీసీ జేఏసీ చేపడుతున్న ఉద్యమం సమాజ హక్కుల సాధన దిశగా ముందుంటుందని పేర్కొన్నారు. బీసీలకు తగిన గౌరవం, ప్రాధాన్యం రావాలంటే అందరం ఒక్కటై బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బీసీ బంద్ ను విజయవంతం చేయాలి..

రామాయంపేట మేజర్ న్యూస్



స్థానిక ఎన్నికల్లో 42 శాతం బి సి రిజర్వేషన్ నిలుపుదల చేయడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఇచ్చిన పిలుపుమేరకు శనివారం బందును విజయవంతం చేయాలని నిజాంపేట బీసీ సంక్షేమ మండల అధ్యక్షులు మావురం రామచంద్రం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలు బందుకు మద్దతు తెలపాలని కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించినప్పటికీ హైకోర్టు సుప్రీంకోర్టు కొట్టి వేయడం పై బీసీ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ నాయకులు జీడి చంద్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బచ్చు రాజు పల్లి లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం..

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే రోగాలు దరిచేరని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఇండ్ల నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని విడుదల వారీగా ఇంటి నిర్మాణం చేపడుతున్నటువంటి లబ్ధిదారులకు డబ్బులను వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి రాము, తదితరులు పాల్గొన్నారు.



# మంజీరా విద్యాలయంలో ముందస్తు దీపావళి సంబరాలు



రామాయంపేట న్యూస్

రామాయంపేట పట్టణంలోని మంజీర విద్యాలయంలో ముందస్తుగా దీపావళి సంబరాలను అంబరాన్నంటే విధంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వాసవి మాట్లాడుతూ దీపావళి పర్వదినం గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవే భారతీయ పండుగలు. దివ్యకాంతుల దీపావళి జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడు అనే రాక్షసుడుని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనంద ఉత్సాహం మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెప్తుంది. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండగ విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ అమావాస్య రోజున దీపావళి జరుపుకుంటారు. ముందు రోజు నరక చతుర్దశి జరుపుకుంటారు. దీపమాలికల శోభలతో వెలుగొందే గృహాలు ఆనంద కోలాహలంతో వెలివేసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు ,పిండి వంటల గుమగుమలు బాణాసంచా చప్పుళ్లు ఈ దివ్య దీపావళి సోయగాలు .

దీపం జ్యోతి: పరబ్రహ్మ దీపం సర్వతా మోపహమ్ దీపేన సాధ్యతే సర్వం సంధ్యా దీప నమో స్తుతి.

దీపం బ్రహ్మత్వం మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి ,సద్గుణ సంపత్తికి నిదర్శనంగా దీపాన్ని భావిస్తారు. అందుకే మహిళా మణులంతా ఆశ్వయుజ బహుళ చతుర్దశి నుంచి కార్తీక మాసం అంతా మట్టి ప్రమిదలలో దీపాలను వెలిగిస్తారు. ఇది సౌభాగ్యానికి, సౌజన్యానికి, సౌశీల్యానికి , ప్రత్యేకంగా భావిస్తారు. దీపావళి రోజున మహాలక్ష్మి పూజను జరుపుకోవడానికి ఓ విశిష్టత ఉంది .శ్రీహరి వద్ద ఎప్పుడూ ఉండడం న్యాయమా అని ఇంద్రుడు లక్ష్మీదేవిని ప్రశ్నించగా, నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు నేను అనుగుణంగా మహర్షులకు మోక్షలక్ష్మి రూపంగా, విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మి గా, విద్యార్థులు నన్ను ఆరాధిస్తే విద్యాలక్ష్మిగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించే వారికి ధనలక్ష్మిగా ,వారి సమస్త కోరికలు నెరవేర్చి వరలక్ష్మి దేవిగా ప్రసన్నరాలవుతానని సమాధానమిచ్చింది. అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించే వారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం లక్ష్మీ పూజలు నిర్వహించి దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చి పాఠశాలలో దీపావళి సంబరాలు నిర్వహించడం జరిగింది .ఇందులో పాఠశాల కరస్పాండ్ జితేందర్ రెడ్డి వాసవి, ప్రిన్సిపల్ సురేష్ మౌనిక ,సౌమ్య ,మీనా శ్రీనిత, అనిల్ ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియుటిఎస్ మండల కమిటీ ఎన్నిక..



రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా ఇప్ప శ్రీకాంత్ రెడ్డి,ని ఏకగ్రీవంగా ఎన్నుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమెదక్ జిల్లా పిఆర్టియుటిఎస్ గౌరవ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్,ఎన్నికల అధికారి గా రామాయంపేటఅధ్యక్షులు వెంకట్ రెడ్డి, నిజాంపేట మండల ప్రధాన కార్యదర్శి రాందేవ్ వెంకటేష్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దేశరాజు,రమేష్ బాబు, మండలఅసోసియేట్ అధ్యక్షులు శ్రీ కొండపర్తి శ్రీనివాస్ చారి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్,ప్రాథమిక సభ్యులుదేవయ్య, నేరెళ్ల శ్రీనివాస్,జెల్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## రామాయంపేట డబుల్ బెడ్ రూమ్ కేసీఆర్ కాలనీ వాసులు సమావేశం లో అధ్యక్షుని ఎన్నిక

రామాయంపేట మేజర్ న్యూస్

రామాయంపేట డబుల్ బెడ్ రూమ్ కేసీఆర్ కాలనీ సంఘం కార్యవర్గ సభ్యులు, కాలనీవాసుల సమక్షంలో నేడు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాలనీకి జరగబోయే పనులు వివరాలను తెలియజేయడం జరిగింది. కాలనీలో ప్రభుత్వ ఆధ్వర్యంలో సిసి రోడ్లు డ్రైనేజీలు త్వరలోనే పూర్తి చేస్తామని గతంలోనే పిసిసి కార్యదర్శి సుప్రభాతరావు తెలియజేయడం జరిగింది. అందుకు కాలనీ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాలనీ సంఘం అధ్యక్షుడిగా మూడోసారి కట్ట ప్రభాకర్ ని సభ్యులు అంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేసి కాలనీ గ్రూపులో తెలియజేయడం జరుగుతుంది.

## స్పృహ కోల్పోయిన వ్యక్తి కి ఏలా చికిత్స చేయాలి అని ఆగాహన

రేగోడు మేజర్ న్యూస్:

స్పృహ కోల్పోయిన వ్యక్తికి ఎలా చికిత్స అందించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వికాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన రేగోడు తాహసిల్దార్ కార్యాలయం, స్థానిక పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందికి డాక్టర్ వికాస్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ అకస్మాత్తుగా వ్యక్తి స్పృహ కోల్పోయి పడిపోతే,ముందుగా వ్యక్తి నాడి,శ్వాస తీసుకుంటున్నారా లేదా అని ముక్కు దగ్గర చెవి పెట్టి శ్వాస తీసుకుంటున్నారా లేదా అని పరిశీలించాలని శ్వాస తీసుకుంటే లో బిపి వల్ల డీహైడ్రేషన్ వల్ల ఉండవచ్చని గుర్తించాలి, నాడీ వ్యవస్థ పని చేయక శ్వాస తీసుకోకే పోతే ఆ వ్యక్తి గుండెపోటుకు గురి అయ్యారని గుర్తించి ఛాతిపై రెండు చేతులు పెట్టి ఐదు సెంటీమీటర్ల లోతు వరకు 30 నుంచి 120 సార్లు నొక్కాలని, అతని ముక్కును మూసి మన నోటి ద్వారా శ్వాస అందించాలని తదుపరి చికిత్స కోసం 108కు ఫోన్ చేసి ఆస్పత్రికి తరలించాలని డాక్టర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్వేత ,ఝాన్సీ ,మురళి, తహసిల్దార్ దత్త రెడ్డి,ఎస్సై పోచయ్య,ఏఎస్ఐ శంకర్,గిర్దవార్ విజయలక్ష్మి ,రెవెన్యూ ,పోలీస్, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



# పునః ప్రారంభమైన రంజా నాయక్ తండ పాఠశాల


ఉపాధ్యాయురాలి ఇష్టరాజ్యం

బడికి తాళం

- పంతులమ్మకు రాష్ట్ర ఉన్నత శాఖ డైరెక్టర్ అండదండలు ఉన్నాయని ఆరోపణలు

రేగోడు మేజర్ న్యూస్:

నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన పంతులమ్మ .. ప్రాథ దశలోనే విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం


సూర్య www.suryaa.com

16 Oct 2025 - Page 2

ఉపాధ్యాయురాలి ఇష్టరాజ్యం బడికి తాళం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రకారం ప్రతి ఒక్కరు చదువుకోవాలని చట్టం చెబుతున్నా.. విద్యార్థుల హక్కులను కాల రాస్తున్నారు. రాష్ట్రస్థాయి విద్యాశాఖ డైరెక్టర్ అండదండలతో ఆ పంతులమ్మ ఇష్ట రాజ్యానికి అంతులేకుండా పోయింది. జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోకపోవడంతో ఆమె ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది. ఫలితంగా పేద గిరిజన విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుంది. మెదక్ జిల్లా రేగోడు మండలంలోని రంజాన్ నాయక్ తండాలో గతంలో ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసింది. ఇందులో సుమారు 15 మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. 2023 సెప్టెంబర్ 3న ఒక మహిళా టీచర్ విధుల్లో చేరారు. విధుల్లో చేరిన వెంటనే రెండేళ్లపాటు డిప్యూటేషన్ వెళ్లడంతో రెండేళ్లపాటుగా బడికి తాళం పడింది. బడిని తెరిపించాలంటూ జనవరి నెలలో సూర్య దినపత్రిక కథనం ప్రచురితం చేసింది. అయినా ప్రభుత్వం స్పందించలేదు. ఈ సంవత్సరం పాఠశాలలో పూనమ్ ప్రారంభమైనా రంజాన్ నాయక్ తండా పాఠశాల మాత్రం తెరుచుకోలేదు. రంజా నాయక్ తండా పాఠశాల టీచర్ ఈ సంవత్సరం సెప్టెంబర్ 4న మళ్లీ తిరిగి విధిలో చేరారు. విధుల్లో చేరినా బడిని మాత్రం తెరవలేదు. పిచ్చి మొక్కలతో పాఠశాల సమీపం అపరిశుభ్రతగా మారింది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేర్పించాల్సిన పాఠశాల పంతులమ్మ.. సంబంధిత అధికారులు.. నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాలని నెల నెల వేతనాలు ఇస్తున్నా .. బడికి రాని పంతులమ్మ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఆమెకు వత్తాసు పలకడం పట్ల అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో విద్యా శాఖ డైరెక్టర్ అండదండలతో పాఠశాలలకు రావడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండేళ్ల పాటు రంజాన్ నాయక్ తండా పాఠశాలకు తాళం పడి ఉన్నా.. పాఠశాల నిధులు మాత్రం డ్రా చేసినట్లు తెలుస్తోంది. పాఠశాల తెరుచుకోకపోయినా.. మెయింటెనెన్స్ నిధులు ఎలా డ్రా చేస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం ప్రేమ్ ప్రసాద్ ను వివరణ కోరగా.. రెండేళ్ల పాటు డిప్యూటేషియన్ పై వెళ్లి వచ్చి మళ్లీ తిరిగి వీధిలో చేరారని తెలిపారు. మళ్లీ లీవ్ లెటర్ ఇచ్చి వెళ్లారని చెప్పారు. దాంతో పాఠశాలకు తాళం వేసి ఉందని, సెలవు అయిపోయి తిరిగి వచ్చిన తర్వాత బడిని తెరిపిస్తామని చెప్పారు. పాఠశాల గ్రాంట్ పంతులమ్మ ఉన్నప్పుడే డ్రా చేశారని ఆయన పేర్కొన్నారు.




**రేగోడు మేజర్ న్యూస్:**

ఉపాధ్యాయురాలి ఇష్టరాజ్యం బడికి తాళం- పంతులమ్మకు రాష్ట్ర ఉన్నత శాఖ డైరెక్టర్ అండదండలు ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయని రేగోడు మండలంలోని రంజా నాయక్ తాండ పాఠశాలపై గురువారం నేటి దినపత్రిక సూర్య( మేజర్ న్యూస్) కథనాన్ని ప్రచురితం చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే కథనానికి స్పందించి ఉన్నత విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయురాలి( పంతులమ్మ) లీవ్ రద్దుచేసి పాఠశాలలో చేరే విధంగా ఆదేశాలు ఇవ్వడంతో రంజా నాయక్ తాండ లో ఉపాధ్యాయురాలు విధుల్లో చేరడంతో శుక్రవారం పాఠశాల పునః ప్రారంభమైంది, పాఠశాలలో విద్యను అభ్యసించే వారి తల్లిదండ్రులు, మండలంలోని ప్రజలు, ఈ కథనం ద్వారా పాఠశాల పునః ప్రారంభమయ్యే విధంగా ప్రచురితం చేసిన కథనానికి నేటి దినపత్రిక సూర్య కు మండల ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసిస్తున్నారు.

నేటి దినపత్రిక సూర్య ఎఫెక్ట్

## డీటీ పోస్టు భర్తీ... పనులన్నీ ఫాస్ట్

### - సూర్య పత్రికకు స్పందన

**తూప్రాన్ : మేజర్ న్యూస్**



తూప్రాన్ మండల రెవెన్యూ కార్యాలయంలో కీలకమైన డిప్యూటీ తహసీల్దారు పోస్టు ఐదు నెలల నుంచి ఖాళీగానే ఉంటోంది. ఫలితంగా అన్నిరకాల ఫైళ్ల క్లియరెన్స్ పనులు నత్తనడకన కదులుతున్నాయి. ఈ అధికారి చూడాల్సిన బాధ్యతలను ఒక్క తహసీల్దారే చూసుకుంటూ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. తూప్రాన్ మండలంలో రెవెన్యూ, భూ సమస్యలు, భూభారతి అర్జీలు విపరీతంగా ఉంటున్నాయి. కార్యాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగికి పనిభారం ఎక్కువగా ఉంటుంది. ఇరుకైన గదులు, పైగా పని వత్తిడి పెరిగి సకాలంలో ఏ పనులూ జరగడంలేదు. అర్జీదారులు రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరిగిపోతున్నారు. పనులు జరుగక విసుక్కుంటున్నారు. తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు పోస్టే అతి ముఖ్యమైంది. ఆఫీసులో ప్రతి ఫైలు కదలాలంటే, ప్రతి లెటర్ కావాలంటే డీటీ క్లియర్ చేస్తేనే తహసీల్దారు టేబుల్ పైకి వెళుతుంది. అలాంటి ముఖ్యమైన పోస్టును ఉన్నతాధికారులు ఐదు నెలలుగా భర్తీ చేయకుండా పెండింగులో ఉంచుతున్నారు. తహసీల్దారు రెండు పదవులను చేయలేక ఇబ్బందిపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. డీటీ పోస్టు ఖాళీగా ఉండడంతో రెవెన్యూ ఆఫీసు పనులన్నీ నత్తనడకన సాగుతున్నాయి. దీనిపై సూర్య దినపత్రికలో కథనం రావడంతో స్పందించి తూప్రాన్ కు మళ్ళీ నూతన డీటీని నియమించారు. దీంతో ప్రజల సమస్యలు చకచకా తీరడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

**రామాయంపేట మేజర్ న్యూస్**



కాలానుగుణంగా పాడి పశువులకు వచ్చే వ్యాధుల నివారణకు ప్రభుత్వం ఉచితంగా అందించే టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి పి. శ్రీనివాస్ అన్నారు. రామాయంపేట మండల పరిధి ఝాన్సీ లింగాపూర్, సుతార్ పల్లి లో శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా.. వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ... టీకాలు వేయడం వల్ల పాల దిగుబడి తగ్గుతుందనే అపోహమాని ప్రతి రైతు విధిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం వచ్చే నెల 14 వరకు కొనసాగుతుందన్నారు. 94 తెల్ల పశువులకు 87 నల్ల పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లైవ్ స్టాఫ్ అసిస్టెంట్లు శ్రీనివాస్, రాజు, ఓఎస్ వెంకట్, గోపాలమిత్రలు ఎస్.ప్రసాద్, ఎం. శ్రీనివాస్, యాదగిరి ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.